# మొక్కల సంరక్షణ అందరి బాధ్యత

- మహబూబ్‌నగర్ మున్సిపల్ చైర్మన్ నర్సింహులు
- ఆయా గ్రామాల్లో వైభవంగా హరితోత్సవం



మహబూబ్‌నగర్‌టౌన్ : మొక్కలకు నీరు పోస్తున్న మున్సిపల్ చైర్మన్ కేసీ నర్సింహులు



అడ్డాకులలో హరితోత్సవం ర్యాలీలో పాల్గొన్న ఎంపీపీ, ప్రజాప్రతినిధులు



రాజాపూర్‌లో మొక్కలు నాటుతున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

మహబూబ్‌నగర్‌టౌన్, జూన్ 19 : మొక్కల సంరక్షణ అందరి బాధ్యత అని మున్సిపల్ చైర్మన్ కేసీ నర్సింహులు అన్నారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం హరిత దినోత్సవాన్ని నిర్వహించారు. పోలీస్‌లైన్ హైస్కూల్, భగీరథకాలనీ నుంచి పసులకిష్టారెడ్డి ఫంక్షన్ హాల్ రోడ్డుకు ఇరువైపులా మొక్కలు నాటి నీరు పోశారు. అదేవిధంగా అప్పన్నపల్లి బ్రిడ్జికి ఇరుపైపులా తొట్లలో మొక్కలు నాటి నీరు పోశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటి ఆవరణలో మొక్కలు నాటాలని సూచించారు. కార్యక్రమంలో ముడా చైర్మన్ గంజివెంకన్న, మున్సిపల్ వైస్‌చైర్మన్ తాటిగణేశ్, కమిషనర్ ప్రదీప్‌కుమార్, ఎంఈ సుబ్రమణ్యం, ఏఈ హరికృష్ణ, కౌన్సిలర్లు రా ము, కిశోర్, నర్సింహులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## రాజాపూర్‌లో..

రాజాపూర్, జూన్ 19 : ప్రతిపౌరుడూ మొక్కలు నాటి సంరక్షించే బాధ్యత తీసుకోవాలని ఎంపీపీ సుశీల అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం మండల కేంద్రంలోని పల్లెప్రకృతి వనంలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మోహన్‌నాయక్, తాసీల్దార్ రాంబాయి, ఎంపీడీవో లక్ష్మీదేవి, ఏపీవో భారతి, సర్పంచ్ బచ్చిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## హన్వాడలో..

హన్వాడ, జూన్ 19 : తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా హరితహారం దినోత్సవం సందర్భంగా సోమవారం మండలంలోని 35 గ్రామ పంచాయతీల్లో హరితహారం మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. పాఠశాల ఆవరణ, గ్రామ పంచాయతీ సరిసరాల్లో, రోడ్డుకు ఇరువైపులా ప్రజాప్రతినిధులు మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఎంపీపీ బాలరాజ్, ఎంపీడీవో ధనుంజయగౌడ్, జెడ్పీటీసీ విజయనిర్మల, ఈవోపీఆర్డీ వెంకట్‌రెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.

## బాలానగర్‌లో..

బాలానగర్, జూన్ 19 : దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా హరితోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం మండలంలోని ఉటకుంటతండా గ్రామ పంచాయతీ ఆవరణలో సర్పంచ్ లలిత మొక్కలు నాటి నీళ్లు పోశారు. కార్యక్రమంలో సింగిల్‌విండో డైరెక్టర్ మంజూనాయక్, వార్డు మెంబర్లు ఉన్నారు.

## మూసాపేట, అడ్డాకుల మండలాల్లో

మూసాపేట(అడ్డాకుల), జూన్ 19 : అడ్డాకుల మండల కేంద్రంతోపాటు, ఆయా గ్రామాల్లో హరితోత్సవ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. గ్రామ ప్రజలతోపాటు కలిసి ర్యా లీ నిర్వహించి మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఎంపీపీ దోనూరు నాగార్జునరెడ్డి, ఎంపీడీవో మంజుల, తాసీల్దార్ కిషన్, ఎస్సై మాధవరెడ్డి, డిప్యూటీ తాసీల్దార్ శ్రీనివాసులు, ఎంపీవో విజయలక్ష్మి, సింగిల్‌విండో చైర్మన్ జితేందర్‌రెడ్డి, ఎంపీఎం సుధీర్‌కుమార్, సర్పంచులు, ఎంపీటీసీలు, పంచాయతీ సభ్యులు, ఉపాధి సిబ్బంది, నాయకులు, కార్యకర్తలు, సిబ్బంది ఉన్నారు.

## గండీడ్‌లో..

గండీడ్, జూన్ 19 : తెలంగాణలో గ్రామాలన్నీ పచ్చని ప్రకృతిలో ఒదిగి పోయాయని జెడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా హరిత దినోత్సవ సందర్భంగా మండలంలోని పెద్దవార్వల్‌లో మొక్కలు నాటి నీళ్లు పోశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో చెట్లు ఉండడంతో వర్షాలు సమృద్ధిగా పడి పంటలు పండుతున్నాయన్నా రు. మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో సర్పంచులు మొక్కలు నాటి నీరు అందించి హరితోత్సవాన్ని ఘనంగా జరుపు కొన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ మాధవి, వైస్ ఎంపీపీ ఈశ్వరయ్యగౌడ్, ఎంపీడీవో రూపేందర్‌రెడ్డి, తాసీల్దార్ జ్యోతి, ఏపీ వో హరిచంద్రుడు, ఏపీఎం బాలకృష్ణ, సర్పంచ్ లలిత, ఫీల్డ్ అసిస్టెంట్లు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, ఐకేపీ సిబ్బంది పాల్గొన్నారు.

## మహ్మదాబాద్‌లో..

మహ్మదాబాద్, జూన్ 19 : హరితహారంతో పల్లెలన్నీ పచ్చదనంతో నిండి ఉన్నాయని ఎంపీపీ మాధవి, జెడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో హరితోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నంచర్ల, జూలపల్లి గ్రామాల్లో వారు మొక్కలు నాటి నీరు పోశారు. మండలంలోని వెంకట్‌రెడ్డిపల్లి సర్పంచ్ మరికంటి శమంతకమణి మొక్కలు నాటి నీరు పోశారు. కార్యక్రమంలో సర్పంచులు కిరణ్‌కుమార్‌రెడ్డి, రాఘవేందర్, అంజిలయ్య, పార్వతమ్మ, గీతాబాయి, వెంకట్‌రాంరెడ్డి, నాయకులు బాలవర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

## దేవరకద్రలో..

దేవరకద్ర, జూన్ 19 : దేవరకద్రతోపాటు మండలంలోని అన్ని గ్రామాల్లో తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు జరిగాయి. సోమవారం దేవరకద్ర మైనార్టీ గురుకుల పాఠశాల వద్ద విద్యార్థులతో కలిసి ఎంపీపీ రమాదేవి మొక్కలు నాటారు. అనంత రం ఆమె మాట్లాడుతూ నాటిన ప్రతి మొక్కనూ విద్యార్థులు దత్తత తీసుకొని పెంచాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ కొండ విజయలక్ష్మి, ఎంపీవో శ్రీనివాసులు, పంచాయతీ కార్యదర్శి సీతానాయక్, విద్యార్థులు పాల్గొన్నారు.

## భూత్పూర్‌లో..

భూత్పూర్, జూన్ 19 : హరితహారం కార్యక్రమంతో రాష్ట్రంలో అడవుల శాతం పెరిగిందని మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్ తెలిపారు. హరితహారంతో గ్రామంలో పచ్చదనం, పెరగడంతో ప్రజలు ఆరోగ్యంగా ఉంటున్నట్లు ఆ యన తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ కదిరె శేఖర్‌రెడ్డి, ఎంపీడీవో మున్నీ, ఎంపీవో విజయకుమార్, కౌన్సిలర్ శ్రీనివాస్‌రెడ్డి, గోప్లాపూర్ సత్యనారాయణ, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## చెట్లు ఉంటేనే ప్రాణకోటికి మనుగుడ

దేవరకద్ర రూరల్(కౌకుంట్ల), జూన్ 19 : చెట్లు ఉంటేనే అవసరమైనంత ప్రాణవాయువు లభిస్తుందని, దాని ద్వారానే ప్రాణకోటికి మనుగడ అని దేవరకద్ర ఎంపీపీ రమాదేవి, జెడ్పీటీసీ అన్నపూర్ణ పేర్కొన్నారు. కౌకుంట్ల, చిన్న చింతకుంట మండలాల్లో తెలంగాణ దశాబ్ది వేడుకల్లో భాగంగా సోమవారం హరితోత్సవం ఘనంగా నిర్వహించారు. కౌకుంట్ల మండలంలోని రాజోళిలో నిర్వహించిన హరితోత్సవంలో ఎంపీపీ, జెడ్పీటీసీ పాల్గొన్నారు. ముందుగా పల్లెప్రకృతి వనం, క్రీడాప్రాంగణం, రెండుచోట్లా హైమాస్ట్ లైట్లు ప్రారంభించారు. అనంతరం గ్రామంలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో సర్పంచ్ కృష్ణవేణి, ఎంపీడీవో శ్రీనివాసులు, ఎంపీవో శ్రీనివాస్‌రెడ్డి, ఏపీవో రవిప్రకాశ్, సర్పంచుల సంఘం మండలాధ్యక్షుడు శివరాజు, ఎంపీటీసీ కిష్టన్న, సర్పంచులు స్వామి, శ్రీనివాసులు, నాయకులు రామకృష్ణ, అంగన్‌వాడీ, ఆశాలు పాల్గొన్నారు.

## మిడ్జిల్‌లో..

మిడ్జిల్, జూన్ 19 : హరితహారంలో మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని ఎంపీపీ సుదర్శన్, జెడ్పీటీసీ శశిరేఖ అన్నారు. సోమవారం మండల కేంద్రంతోపాటు వాడ్యాల్, బోయిన్‌పల్లి, రాణిపేట, కొత్తపల్లి, చిల్వేర్, వేముల, మల్లాపూర్ తదితర గ్రామాల్లో హరితోత్సవంలో భాగంగా స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఎంపీడీవో సాయిలక్ష్మి, ఎంపీవో అనురాధ, సర్పంచులు రాధిక, మంగమ్మ, జంగిరెడ్డి, నారాయణరెడ్డి, నిరంజన్, పంచాయతీ కార్యదర్శులు, నాయకులు వెంకట్‌రెడ్డి, శ్రీనివాసులు, మల్లయ్య, రామచంద్రయ్య, జగన్‌గౌడ్, సుకుమార్, వెంకటయ్య, జంగయ్య పాల్గొన్నారు.

## నవాబ్‌పేటలో..

నవాబ్‌పేట, జూన్ 19 : దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం మండలంలోని వివిధ గ్రామాల్లో హరిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగానే ఆయా గ్రామాల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు మొక్కలు నాటి ఉత్సవాలను వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ అనంతయ్య, జెడ్పీటీసీ రవీందర్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ నర్సింహులు, ముడా డైరెక్టర్ చెన్నయ్య, తాసీల్దార్ రాజేందర్‌రెడ్డి, ఎంపీడీవో శ్రీలత, మైసమ్మ ఆలయ కమిటీ చైర్మన్ పాశం కృష్ణయ్య, సర్పంచులు గోపాల్‌గౌడ్, యాదయ్యాయాదవ్, సౌజన్య, పాండురంగారెడ్డి, పాశం జంగమ్మ, లలితమ్మ, బొజ్జమ్మ, కృష్ణయ్య, సత్యం, మండల కోఆప్షన్ సభ్యుడు తాహేర్, ఏపీవో జ్యోతి, మాజీ ఎంపీపీ శీనయ్య పాల్గొన్నారు.



బాలానగర్ : మొక్కలు నాటుతున్న సర్పంచ్ లలిత, మహిళలు



గండీడ్ : పెద్దవార్వల్‌లో మొక్కలు నాటి నీళ్లు పోస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ



మహ్మదాబాద్ : వెంకట్‌రెడ్డిపల్లిలో హరితోత్సవాన్ని నిర్వహిస్తున్న సర్పంచ్



దేవరకద్ర : మైనార్టీ గురుకుల పాఠశాల వద్ద మొక్క నాటి నీళ్లు పోస్తున్న నాయకులు



భూత్పూర్ : మద్దిగట్లలో మొక్కకు నీళ్లు పోస్తున్న ఎంపీపీ కదిరె శేఖర్‌రెడ్డి



దేవరకద్ర రూరల్ : రాజోళిలో మొక్కలు నాటుతున్న ఎంపీపీ, జెడ్పీటీసీ.



హన్వాడ : వేపూర్‌లో మొక్కకు నీరు పోస్తున్న నాయకులు, అధికారులు



మిడ్జిల్‌లో మొక్కలు నాటిన ఎంపీపీ, జెడ్పీటీసీ